**F.No.1/ICOP/ROB(HYD)/2019-20**
Government of India
Ministry of Information and Broadcasting
Regional Outreach Bureau
Hyderabad
*****

**Sub: Submission of details of activities organized on EBSB – Reg.,**

Kindly find below the details of activities organized on Ek Bharat Shrestha Bharat in respect of ROB, Hyderabad:

1. Comprehensive Report in 200 words:

ROB, Hyderabad, Telangana region organized ICOPs on Ek Bharat Shresta Bharat on 01.01.2020 and 14.02.2020 respectively. As part of the ICOPs – ROB, Hyderabad conducted rallies, essay writing, quiz, Well Baby Show, patriotic songs and Rangoli competitions, cultural programmes and highlighted the theme.

| ROB/FOB | Type of Programme | No. of programmes organized | Venue of programme | Date | VIPs participation |
|---|---|---|---|---|---|
| 1. ROB, Hyderabad | ICOP | 1 | CGO Complex, Kavadiguda, Secunderabad | 01.01.2020 | Shri S. Venkateswar, DG, ROB/PIB, Shri P. Ratnakar, Dy Dir and others |
| 2. ROB, Hyderabad | ICOP | 1 | Koti, Hyderabad | 14.02.2020 | Sri T Rajasingh, Hon'ble MLA |

2. Photographs










ROB, Hyderabad organized an ICOP on EBSB at VV Functional Hall, Koti, Hyderabad on 14.02.2020. Shri T. Raja Singh, Hon’ble MLA participated as chief gust.

3. Press clippings:

# జాతీయ భావాన్ని పెంపొందించేందుకే..

- 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ప్రధాన లక్ష్యం
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**సుల్తాన్‌బజార్:** భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలు, ఆచారాలు కలిగిన మన దేశంలో ప్రజలందరి మధ్య జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ప్రధాన లక్ష్యమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. కేంద్రప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ రీజినల్ ఔట్‌రిచ్ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం నిర్వహించారు. జాంబాగ్‌లోని వివేకవర్ధని ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు. నేటి యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**వీర జవానులను ఆదర్శంగా తీసుకోవాలి...**

అఖండ భారతవనిని ఏకతాటిపై తీసుకువచ్చి పోరుగు రాష్ట్రాల సంస్కృతి, వారసత్వ సంపద గురించి మన రాష్ట్ర యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దులో నిరంతరం సేవాలను అందిస్తున్న మన వీరజవానులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రీజినల్ అవుట్‌రిచ్ బ్యూరో సహాయ సంచాలకులు హరిబాబు మాట్లాడారు. 2015 అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక రాష్ట్రం, సంస్కృతీ, సంప్రదాయాలను మరో రాష్ట్రం తెలుసుకునే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. గత ఐదేళ్ల నుంచి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కోఠి మహిళ కళాశాల అసిస్టెంట్ ప్రొ. అరుణ, వీవీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సురేశ్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్ కులకర్ణి, ప్రభాకర్‌తో పాటు వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



# జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే..

# ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే రాజాసింగ్**

**సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 14 :** భిన్న సంస్కృతులకు నిలయమైన సంప్రదాయాలు, ఆచారాలకు అనువైన భారత దేశంలోని ప్రజలందరి మధ్య జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ప్రధాన లక్ష్యమని గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రాజాసింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జాంబాగ్‌లోని వివేక్‌వర్ధిని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జాతీయ సమైఖ్యత ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లక్ష్యం పేరిట కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ రీజినల్ ఔట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు అయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువశక్తిపైనే ఆధారపడి ఉందన్నారు. నేటి యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అఖండ భారతావనిని ఏకతాటిపై తీసుకువచ్చి పొరుగు రాష్ట్రాల సంస్కృతి, వారసత్వ సంపద గురించి మన రాష్ట్ర యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో నిరంతరం సేవలను అందిస్తున్న మన వీర జవానులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రీజినల్ ఔట్‌రీచ్ బ్యూరో సహాయ సంచాలకులు హరిబాబు మాట్లాడుతూ.. 2015 అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయి పటేల్ 140 వర్ధంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక రాష్ట్రం, సంస్కృతి, సంప్రదాయాలను మరో రాష్ట్రం తెలుసుకునే విధంగా అనేక కార్యక్రమాలను గత ఐదేండ్ల నుంచి చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కోఠి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్ కులకర్ణి, ప్రభాకర్‌తో పాటు వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్